# బీఆర్‌ఎస్‌తోనే తండాల్లో అభివృద్ధి



కొల్లాపూర్ 9వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మాతృమూర్తి బీరం బిచ్చమ్మ



నార్లాపూర్ రాంనాయక్‌తండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బీరం తోబుట్టువులు

- **గిరిజన తండాల్లో ఎమ్మెల్యే బీరం తోబుట్టువుల ప్రచారం**
- **కారు గుర్తుకు ఓటేస్తే మరింత అభివృద్ధి**

కొల్లాపూర్, నవంబర్ 7: గిరిజన తండాల తలరాత మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తోబుట్టువులు ఉమ, వీణ అన్నారు. మంగళవారం వారు మండలంలోని రాంనాయక్‌తండాలో నార్లాపూర్ ఎంపీటీసీ పాండునాయక్, సర్పంచ్ చిట్టెమ్మవెంకటయ్య, పార్టీ నాయకులతో పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేయాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పెద్దగట్టు చిన్న వాగు పై ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి రూ.3కోట్ల వ్యయంతో హైలెవెల్ వంతెన నిర్మాణం చేయించాడని చెప్పారు. అలాగే ముక్కిడిగుండం–నార్లాపూర్ మధ్య ఎర్ర గట్టు పెద్దవాగు పై రూ.9.60కోట్ల వ్యయంతో వంతెన పనులు మొదలయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిరంజన్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**తనయుడి గెలుపు కోసం తల్లి..**

కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం పట్టణంలోని 9వవార్డులో గడపగడపకు మాతృమూర్తి బీరం బిచ్చమ్మ ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అనేక శాశ్వత అభివృద్ధి పనులతో పాటు పట్టణంలో రూ,కోటితో ఖాదర్‌బాష దర్గా రోడ్డు సీసీరోడ్డుగాను, ఈద్గా అభివృద్ధి, దర్గా ఆవరణలో తన సొంత నిధులతో షెడ్ నిర్మించిన విషయాన్ని బీరం బిచ్చమ్మ గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేసే నాయకుడెవ్వరో గుర్తించి కారుగుర్తుకు ఓటేయాలని, హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీరం బిచ్చమ్మ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ముస్తాపా, ఫయాజ్ ఉన్నారు.


## బీఆర్‌ఎస్సే తెలంగాణకు శ్రీరామరక్ష



సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు

పాన్‌గల్, నవంబర్ 7: సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరిచారని, బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ రాములు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు వల్ల లబ్ధిపొందిన వారిని ఇంటింటా కలిసి ఓటు వేయించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయని, పార్టీలను చూసి ఓటు వేయాలని, మంచి చెడ్డ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఓటర్లకు సూచించారు. కర్ణాటకలో 5గంటల కరెంటు కూడా ఇవ్వడంలేదని.. అలాంటి పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రం చీకట్లోకి వెళ్తుందని తెలిపారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాముయాదవ్, సర్పంచులు గోపాల్‌రెడ్డి, బాలస్వామి, నాయకులు నరసింహ, తిరుపతి, జైపాల్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలో నగదు పట్టివేత




కల్వరాల సమీపంలో వాహనాల తనిఖీలో నగదును స్వాధీనం చేసుకున్న పోలీస్ బృందం

వీపనగండ్ల, నవంబర్7: మండలంలోని కల్వరాల గ్రామం రైతు వేధిక భవనం సమీపంలో వాహానాల తనిఖీలో రూ.3లక్షల 97వేల నగదు పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ రవిప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని కల్వరాల గ్రామ సమీపంలో సెంట్రల్ ఫోర్స్ డిపార్ట్‌మెంట్ తో కలిసి వాహానాలను తనిఖీ నిర్వహించడం జరిగింది. కల్వరాల గ్రామానికి చెందిన బి రంజిత్ వాహానంలో రూ.3లక్షల 97వేల నగదు గుర్తించడం జరిగిందన్నారు. సంబంధిత ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధల మేరకు అవసరాల కోసం డబ్బులు వినియోగించుకోవాలని వాహానదారులకు సూచించారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి వంశీకృష్ణ

వీపనగండ్ల, నవంబర్ 7 : వైద్య సిబ్బంది గ్రామాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బందికి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో విష జ్వరాలు సంభవిస్తున్నాయన్నారు. విష జ్వరాలు వచ్చిన వారిని గుర్తించి సరైన మందులను అందించాలని సూచించారు.

## పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే సహించబోం

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్**
- **చిన్నంబావి మండల అధ్యక్షుడి సస్పెన్షన్**

చిన్నంబావి, నవంబర్ 7 : బీఆర్ఎస్ పార్టీలో ఉంటు పార్టీని నడిపించే నాయకులే పార్టీకి వ్యతిరేఖంగా వ్యవహరిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. చిన్నంబావి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదన్నయాదవ్ గత కొంతకాలం నుంచి బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహిస్తున్నాడని ఆయనను జిల్లా అద్యక్షుడు గట్టుయాదవ్ మంగళవారం సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గట్టుయాదవ్ మాట్లాడుతూ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే సహించేది లేదని, బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి బీరం ఆర్థిక సాయం



కొల్లాపూర్: రాముగౌడ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్, నవంబర్ 7: పట్టణంలో 11వ వార్డులో ప్రమాదవశాత్తు మంగళవారం తాళ్ల రాముగౌడ్ మృతిచెందాడు. సమాచారం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులు మృతదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను వారు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిన రూ.10వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖరాచారి, బోరెల్లిమహేష్, ఎల్లాగౌడ్, వార్డు ఇన్‌చార్జి పలక రాముడు, నాయకులు ఖాదర్, పుట్టపాగ రవి, హుస్సేన్, జాకీర్, శివ తదితరులున్నారు.

***బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం***

కోడేరు నవంబర్ 7: మండల పరిధిలోని కొండ్రావుపల్లికి చెందిన జక్కుల బక్కన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈవిషయాన్ని ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్, మంగళవారం గ్రామానికి బక్కన్న పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, గ్రామ అద్యక్షులు జక్కుల అంజి సర్పంచు వెంకటస్వామి, మాజీ సర్పంచు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

***ఆర్థిక సాయంఅం దజేత***

పాన్‌గల్, నవంబర్ 7 : మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ శ్రీనివాసులు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల వీఆర్ఏ సంఘం నాయకులు తమ వంతుగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రమేశ్, నరసింహ, రామకృష్ణ, బషీర్, నాగరాజు, మల్లేశ్, చందు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు




ఎమ్మెల్యే బీరం ఆధ్వర్యంలో చేరుతున్న వెన్నచర్ల కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 7: మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామానికి చెందిన 100 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీనితో వారికి టీఆర్ఎస్ ఖండాలు కప్పి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరే కార్యకర్తలకు గుర్తింపుతో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారాలతో కొల్లాపూర్ లో హార్టికల్చర్ కళాశాల పాలిటెక్నికల్ కళాశాల మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. మరోమారు ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ శర్మ, దయానంద్ తదితరులు ఉన్నారు.

## ఐదోరోజు నాలుగు నామినేషన్లు

కొల్లాపూర్, నవంబర్2: కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం 85 కు ఐదోరోజు మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో ఉడత రామస్వామియాదవ్, (రామాపురం).నీలంకృష్ణయ్య(పెద్దకారాప్వముల),తలారి బాలకృష్ణ (ఎల్లూరు).స్వతంత్ర అభ్యర్థులుగా తమ నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ అందజేశారు.అలాగే ధర్మ సమాజ్ పార్టీ నుంచి పాన్‌గల్ మండల మాజీ ఎంపీపీ ఆది సంధ్యారాణి తమ నామినేషన్‌ను ఎన్నికల అధికారి అందజేశారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి

పాన్‌గల్, నవంబర్ 7: మండలంలోని బుసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తారునాయక్(37) మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్, గిరిజన ఉద్యోగసంఘం నాయకులు శంకర్‌నాయక్, పలువురు ఉపాధ్యాయులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం, విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఆదుకునేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.